# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-01 26, ఆగష్టు 2018

ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదివారం కేంద్ర హోం శాఖామంత్రి రాజ్ నాథ్ సింగ్, ఆర్థిక శాఖామంత్రి అరుణ్ జైట్లీతో వేరు వేరుగా సమావేశమయ్యారు. తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేసిన జోనల్ వ్యవస్థకు ఆమోదం తెలిపే విషయంలో చొరవ చూపినందుకు రాజ్ నాథ్ సింగ్ కు కేసిఆర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రానికి సంబంధించిన ఇతర అంశాలపై చర్చించారు. అరుణ్ జైట్లీని కలిసి మూడు వినతి పత్రాలు సమర్పించారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ఇచ్చే నిధులు వెంటనే విడుదల చేయాల్సిందిగా సిఎం కోరారు. వార్షిక రుణ పరిమితిని మరో 0.50 శాతం పెంచాలని కోరారు. ఎఫ్.ఆర్.బి.ఎమ్. అదనపు నిధులు సమకూర్చాల్సిందిగా అభ్యర్థించారు. డ్వాక్రా సంఘాలకు ఇచ్చే వడ్డీ రాయితీలో కేంద్ర ప్రభుత్వం వాటాను విడుదల చేయాలని కోరారు.

.........................................................................................

**సిపిఆర్ఓ టు సిఎం**